ఖైదీలతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్

ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలి : జడ్జి

జనగామ చౌరస్తా, నవంబర్ 2 : ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సబ్ జైల్‌ను ఆయన తనిఖీ చేశారు. జైలులో వసతి గృహంతో పాటు భోజనశాల, వంట గది, టాయిలెట్స్, రికార్డు రూమ్, ఇతర పరిసరాలను పరిశీలించారు. అనంతరం విక్రమ్ మాట్లాడుతూ ఖైదీలకు అనారోగ్య సమస్యలున్నా, జైలు సిబ్బందితో ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ములాఖత్‌పై ఏవైనా ఫిర్యాదులున్నా తెలియజేయాలని తెలిపారు. బెయిల్ వచ్చి కూడా ఆర్థిక ఇబ్బందులతో విడుదల కాని ఖైదీలుంటే సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఖైదీలకు కూడా ప్రభుత్వం కొన్ని ప్రత్యేక హక్కులు కల్పించిందని చట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ కృష్ణకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 2 : విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు రూ.2 వేల కోట్ల నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర బీసీ కమిషన్‌కు వినతిపత్రం అందజేసినట్లు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రామేశ్వరాచారి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విశ్వబ్రాహ్మణులు కుల వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నందున ప్రతి నెలా రూ.5 వేల పింఛన్‌ను ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణాలు ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలతో పాటు ఇల్లు కట్టించి ఉచిత విద్యుత్ ఇవ్వాలని రామేశ్వరాచారి కోరారు. జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణులు మినీ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసుకోవడానికి ఐదెకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దిగోజు సాంబయ్యచారి, స్వర్ణకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆకోజు ఆంజనేయులు, పొన్నోజు రతన్‌కుమార్, ఇత్తడి పారిశ్రామిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలూరి మల్లికార్జునాచారి, రాగి వైకుంఠ చారి, కమ్మరి, వడ్రంగి, పంచరి శిల్పి స్వర్ణకార చేతి కులవృత్తిదారులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి

కొడవటూరులోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రకాశ్‌రావు

బచ్చన్నపేట, నవంబర్ 02 : కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే రైసు మిల్లులకు పంపించాలని తహసీల్దార్ ప్రకాశ్‌రావు ఆదేశించారు. శనివారం మండలంలోని కొడవటూరు తదితర గ్రామాలను ఆయన సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులను పిలిచి మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా అని తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని రైతులు తీసుకురాగానే నిర్వాహకులు దగ్గరుండి కాంటాలు పెట్టించి మిల్లులకు పంపించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లను అధికారులు వేగవంతం చేయాలని, రైతులకు సమస్యలు లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్‌రావు, సీసీ సత్యనారాయణ, వీవోఏ గంగం వాణి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

★Wanted Experienced Staff for Car/Bike Cleaning Services. Contact Immediately Mobile No.: 9347481888.
NTW-000

ADMISSIONS

★Regular/One Sitting Admissions DMPHA(M), DOM, DMIT, DOA, DDIALY, DANS, GNM, B.Sc Nursing, BPham, B.Sc Agri @ 8500903904, 9493903904, 9515137392.
NTW-000

TO-LET

★Commercial Building 3 Floors + Penthouse for Rent, Beside Akshaya Hotel, Jangaon. Ph: 8099573388.
NT-98831

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

- ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ మిషన్లు అందుబాటులో ఉంచుకోవాలి
- కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, నవంబర్ 2 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాల్లో పూర్తి స్థాయిలో ప్రారంభించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి సివిల్ సప్లై స్టేట్ కమిషనర్ డీఎస్ చౌహాన్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్‌తో ఆయన మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలన్నారు. సన్న రకం ధాన్యం సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరపున రూ. 500 బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ మిషన్లు, ఇతర యంత్ర పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద దొడ్డు రకం ధాన్యాన్ని తీసుకురావొద్దని ఆదేశించారు. తాలు పేరుతో మిల్లర్లు ధాన్యంలో కోతలు విధించకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించి జీవో 27పై చర్చించాలని తెలిపారు. మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీని సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని భద్రపర్చడానికి అవసరమైన మేరకు గోదాములను సిద్ధం గా ఉంచుకోవాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఫోన్ నంబర్‌తో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోగా బ్యాంకు ఖాతా ద్వారా డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. పక్క రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ చెక్‌పోస్టుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.

యాసంగి వరకు చెరువులకు గోదావరి జలాలు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాలఘనపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కావ్య

లింగాలఘనపురం; నవంబర్ 2 : యాసంగి సీజన్ వరకు మండలంలోని ప్రతి చెరువును గోదావరి జలాలతో నింపుతామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని కళ్లెం, లింగాలఘనపురం, కుందారంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. కడియం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతం లింగాలఘనపురం అన్నారు. ఒకప్పుడు ఇక్కడ పనులు లేక ఉపాధికోసం రైతులు కూలి పనులకు వలసవెళ్లేవారన్నారు. దేవాదుల రిజర్వాయర్లతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అయ్యిందన్నారు. జనగామ నుంచి కళ్లెం మీదుగా జీడికల్ వరకుఉన్న బీటీ రోడ్డు, జనగామ నుంచి లింగాలఘనపురం మీదుగా జీడికల్ వరకున్న బీటీ రోడ్డు, చీటూరు దగ్గర బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చానన్నారు. యాసంగిలోపు లింగాలఘనపురంలో గోదాములను ఏర్పాటు చేస్తామని శ్రీహరి వివరించారు. తాను పనులను, పదవులను అమ్ముకునే వ్యక్తిని కాదన్నారు. నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని, వీటికి తోడు సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో మరికొన్ని ఇండ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జనగామ ఆర్డీవో గోపి, డీసీవో మురళీధర మణ, డీఏవో రామారావు నాయక్, ఇన్‌చార్జి తహసీల్దార్ ఆండాలు, ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ కొల్లూరి శివకుమార్, సొసైటీల చైర్మన్లు బుషిగంపల ఉపేందర్, మల్గ శ్రీశైలం, సీఈవోలు మబ్బు మల్లేశం, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్లు నీలం మోహన్, శ్రీలతారెడ్డి, రాజు,నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, గుర్రం బాలరాజు గౌడ్, ఏదునూరి వీరన్న, కేమిడి భిక్షపతి, వేముల కృష్ణారెడ్డి, నీలం భిక్షపతి, కాటం కుమారస్వామి, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, వేమల్ల లింగారెడ్డి, పడిదె రాజశేఖర్, సాదం విజయమనోహర్, ఏవో వెంకటేశ్వర్లు, సీసీలు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జిగా ఎర్రోళ్ల కుమార్‌గౌడ్

రఘునాథపల్లి, నవంబర్ 2 : బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జిగా మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్‌ను నియమించారు. ఈ మేరకు శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఉత్తర్వులు జారీ చేశారు. కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను మండలంలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించిన రాజయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'ప్రజావాణి'ని వినియోగించుకోవాలి

చిల్పూరు, నవంబర్ 2 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని, దీనిని మండల ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ సరస్వతి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలపై ప్రజావాణికి హాజరై వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ కాల్వల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మకుంటను అభివృద్ధి చేయాలి : సీపీఎం

జనగామ చౌరస్తా, నవంబర్ 2 : జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంటను సంబంధిత అధికారులు మరింత అభివృద్ధి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గోపి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రతి రోజూ పట్టణ ప్రజలు వ్యాయామం కోసం ఇక్కడికి వస్తున్నందున మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు. యువకుల దేహదారుఢ్యం కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసిందుకు హర్షం వ్యక్తం చేశారు. మహిళల కోసం ప్రత్యేక జిమ్ ఏర్పాటు చేయాలని గోపి విజ్ఞప్తి చేశారు. బతుకమ్మకుంటలోకి ఆకతాయిలు రాకుండా పోలీసుల నిఘా ఉండాలన్నారు. ఇందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ బతుకమ్మకుంట అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

అజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంఈవో ఫర్వేజ్

జఫర్‌గఢ్, నవంబర్ 2 : మండలంలోని కూనూరుకు చెందిన ఇల్లందుల అజయ్ కుమార్ ఎంబీబీఎస్ సీటు సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంఈవో ఎండీ ఫర్వేజ్ ముఖ్య అతిథిగా హాజరై అజయ్‌కుమార్‌ను అభినందించి సత్కరించారు. ఫర్వేజ్ మాట్లాడుతూ అజయ్‌కుమార్ కూనూరు ప్రభుత్వ పాఠశాలలో 2021-22 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివాడన్నారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ పూర్తి చేసి 'నీట్' పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించాడన్నారు. దీంతో నిర్మల్‌లోని ప్రభుత్వ మెడికల్ కలాశాలలో అజయ్‌కుమార్‌కు ఎంబీబీఎస్ సీటు లభించిందని ఎంఈవో ఫర్వేజ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిజాకుమారి, స్వరూపారాణి, విజయశ్రీ, కవిత, అనిల్ కుమార్, అలీ, రాథోడ్, రాంబాబు, విజయ్ కుమార్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో రహదారిపై గుంతల పూడ్చివేత

రోడ్డుపై గుంతను పూడ్చి వేయిస్తున్న రమేశ్

జఫర్‌గఢ్, నవంబర్ 2 : మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను మాజీ వార్డు సభ్యుడు మాత్రాసి రమేశ్ సొంత ఖర్చులతో శనివారం పూడ్చివేయించారు. వివరాల్లోకి వెళ్తే.. జఫర్‌గఢ్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ వైపు వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డు, మండల కాంప్లెక్స్ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రహదారి లో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాత్రి వేళలో వచ్చే వాహనాలతో పాటు ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో దాతలు ముందుకొచ్చి రోడ్డును బాగు చేయించాలని కోరడంతో మాజీ వార్డు సభ్యుడు మాత్రాసి రమేశ్ స్పందించారు. జీపీ సిబ్బంది సహకారంతో రమేశ్ సుమారు రూ. మూడు వేలు వెచ్చించి సిమెంట్, కంకర, ఇసుకతో పూడ్చివేయించారు. దీంతో రహదారి బాగయ్యింది. గుంతలు పూడ్చివేయించిన రమేశ్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, కారోబార్ వివేక్, మాజీ ఎంపీటీసీ జ్యోతి యాకయ్య, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

కొండచిలువ హతం

రైతుల చేతిలో హతమైన కొండచిలువ

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 2 : రైతుల చేతిలో కొండచిలువ హతమైన ఘటన మండలంలోని చంద్రుతండాలో శనివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని చంద్రుతండాలో రైతు మాలోత్ శ్రీనివాస్ వరికోత మిషన్‌తో పొలంలో వరి కోస్తుండగా కొండచిలువ కనిపించడంతో ఆందోళన చెందాడు. ఇంతలో చుట్టుపక్కల రైతులొచ్చి కర్రతో దానిని హతమార్చారు.

యువకుడి ఆత్మహత్య

నర్మెట, నవంబర్ 2: మనస్తాపంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని వెల్దండలో శనివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నైనాల నగేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దండకు చెందిన ఎడ్మల ఉప్పల్‌రెడ్డి కుమారుడు ఎడ్మల ప్రవీణ్‌రెడ్డి(27) పౌల్ట్రీ ఫామ్‌కు సంబంధించిన దాణా సప్లై సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో నెల రోజులు నుంచి గ్రామంలో ఇంటి వద్దనే ప్రవీణ్‌రెడ్డి ఉంటున్నాడు. ఖాళీగా ఎందుకుంటున్నావని తల్లిదండ్రులు ప్రశ్నించగా, మనస్తాపానికి గురైన ప్రవీణ్‌రెడ్డి శనివారం పురుగుల మందు తాగడంతో బాధితుడిని చికిత్స కోసం జనగామలోని దవాఖానలో చేర్చగా మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుటుంబ సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి

సమావేశంలో సూచనలిస్తున్న విజయశ్రీ

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 2 : సమగ్ర కుటుంబ సర్వేను ఈ నెల 6 నుంచి 18వ తేదీ వరకు మండలంలో సమర్ధంతంగా నిర్వహించాలని ఎంపీడీవో విజయశ్రీ కోరారు. శనివారం పంచాయతీ కార్యదర్శులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే సమయంలో ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, పట్టా దారు పాస్‌బుక్‌ను పరిశీలించాలని విజయశ్రీ సూచించారు. నిబంధలను పాటించి శిక్షణలో తెలిపిన వివరాలను నమోదు చేయాలని కోరారు. సర్వేలో తప్పులు రాకుండా చూడాలన్నారు.

14 నుంచి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ చౌరస్తా, నవంబర్ 2 : జీడికల్లు (జీడికంటి) శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుంచి 27వ తేదీ వరకూ నిర్వహిస్తున్నందున వేడుకలను విజయవంతం చేయాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్లో జీడికల్లు బ్రహ్మోత్సవాలపై కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాలఘనపురం మండలం జీడికల్‌లో జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు జనగామ, యాదగిరిగుట్ట నుంచి భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయాలని ఆయన అధికారులకు సూచించారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణకు అదనంగా శానిటేషన్ వర్కర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జనగామ ఆర్డీవో కే గోపీరామ్, స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ భీమ్‌శర్మ, దేవాదాయ శాఖ ఈవోలు వంశీ, రాములు, అర్చకులు భార్గవాచార్య, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్స్ కిట్లను పరిశీలిస్తున్న ఏసీపీ పార్థసారథి

నర్మెట ఠాణాను తనిఖీ చేసిన ఏసీపీ

నర్మెట, నవంబర్ 2: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని జనగామ ఏసీపీ పార్థసారథి శనివారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను, ఫైల్స్‌ను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్టేషన్‌కు సంబంధించిన పోలీసు వాహనాల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కానిస్టేబుళ్ల కిట్లను పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. తనిఖీల్లో సీఐ కే అబ్బయ్య, ఎస్సై నైనాల నగేశ్ పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం ఉద్యమం ఉధృతం : ఎంఎస్పీ

బచ్చన్నపేట,నవంబర్ 2 : వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నందున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎంఎస్పీ జాతీయ నేత మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్స్‌లో ఎంఆర్ఎపీఎస్, అనుబంధాల సంఘాల సమావేశం జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ దేశంలోనే మొదటగా తెలంగాణలోనే వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి విద్యా, ఉద్యోగ రంగాల్లో మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. లేకుంటే డిసెంబర్ 21న మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యడ మల్లేశ్, గద్దల కిశోర్, సందెన రవీందర్, ఆల్వాల నర్సింగరావు, ఆల్వాల రాజు, గంధమల్ల ఉదయ్, పాకాల కుమారస్వామి, నల్ల అంజయ్య పాల్గొన్నారు.

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా బుగులు వెంకన్న వార కల్యాణం

చిల్పూరు, నవంబర్ 2 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారి వార కల్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కన్నులపండువగా కొనసాగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మండల కేంద్రానికి చెందిన దాతలు నారగోని లింగయ్య, రాజ్‌కుమార్-విజిత, నరేశ్‌కుమార్-సుజని దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి ఈవో మోహన్‌బాబు, ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మాజీ దేవస్థాన డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మీ-మోహన్‌చారి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది కుర్రెంల మోహన్, వీరన్న, మహేశ్, విశాల్, అజేయ్, కృష్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

మృతుడి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం

పాలకుర్తి, నవంబర్ 2: వాళ్లు ఆదర్శ మిత్రులు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి చేయూతనిచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో 2009-10లో పదోతరగతి కలిసి చదివారు. వీరిలో రెడ్డిమల్ల నరేశ్ ఆరేళ్ల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందాడు. నరేశ్ భార్య రెడ్డిమల్ల శారద సైతం ఆనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. వీరికి వర్షిత్(12), శ్రీవల్లి(10) పిల్లలున్నారు. ఆనాథలైన చిన్నారులను చూసి చలించిన గ్రామస్తులు, దాతలు గంట రవీందర్ ఆధ్వర్యంలో శనివారం రూ. లక్ష ఆర్థిక సాయం అందించారు. క్లాస్ మెట్స్ కూడా రూ.50 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఆశోక్, లక్ష్మణ్, రాజు, యాకూబ్, శోభన్‌బాబు, రాజు, మహేందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు

చిల్పూరు, నవంబర్ 2 : రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. గత నెల 16న రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరికి చెందిన ముషిపట్ల మహేశ్ మండలంలోని రాజవరం గ్రామంలోని బంధువుల ఇంటికి బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో వేలేరు మండలం కమ్మర్‌పల్లికి చెందిన జోడుగుంతల రాజు ట్రాక్టర్‌తో వెళ్తూ రాజు బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో మహేశ్‌కు తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నీలిమ హాస్పిటల్‌లో చేర్చారు. ఈ నేపథ్యంలో బాధితుడి తండ్రి ముషిపట్ల వెంకటయ్య శనివారం ఫిర్యాదు చేయడంతో రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు.

ఇంకుడు